క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామన్నపేట: రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ మండలాల్లో శుక్రవారం త్రీ ఫేజ్ కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్కట్‌పల్లిలోని 220కేవీలో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేజ్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా శుక్రవారం వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైన పక్షంలో గృహ వినియోగానికి సైతం నిలిపివేస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించి సహకరించాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం

వలిగొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏదుళ్లగూడెం స్టేజీ వద్ద ఏజేఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి, షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను గురువారం ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మినర్సింహారెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెబోయిన మల్లేష్, ఉప సర్పంచ్ కొత్తోజు కృష్ణాచారి, రాచకొండ బాలరాజు, ప్రభాకర్, శ్రీనివాస్, వీరేషం, భిక్షం, బండ వెంకట్‌రెడ్డి, రాములు, చిరుమర్తి యాదయ్య పాల్గొన్నారు.

పట్ట భద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): వరంగల్-ఖమ్మం- నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జాలకుమారి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో డిప్యూ టీ తహసీల్దార్ షఫీ యొద్దీన్, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

బ్యాగులు అందజేత

చౌటుప్పల్ : మండలంలోని డుమల్కాపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, జంగయ్య, ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

సఫాయి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

మోటకొండూర్: గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న సఫాయి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వంగపల్లి దయాకర్, శ్రీనివాస్, వీరస్వామి, శ్రీశైలం, వీరస్వామి, మొగులయ్య, అరుణ తదితరులు ఉన్నారు.

చెక్కులు పంపిణీ చేయాలి

భువనగిరి రూరల్ : గత ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, బర్రె రమేష్, రాజశేఖర్, చిరంజీవి యాదవ్, అంజద్, కాజం, శివకుమార్, సుభాష్, నగేష్, వెంకటేష్, ఇస్మాయిల్, పెంట నితీష్, నాగారం సూరజ్ పాల్గొన్నారు.

'దళిత బంధు' నిధులు విడుదల చేయాలని వినతి

మోత్కూరు : దళిత బంధు పథకంలో భాగంగా మోత్కూరు, అడ్డగూడూర్ మండలాల్లోని 254 మందికి మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పలువురు దళిత బంధు లబ్దిదారులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హన్మంతు జెండగేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, చిప్పలపల్లి మహేంద్రనాథ్, రఘుపతి, రమేష్, అంజయ్య, రాజు, సైదులు, మహేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గత ప్రభుత్వం అమలు చేసిన దళిబంధు పథకాన్ని కొనసాగించాలని కోరుతూ దళిత బంధు పథకం లబ్దిదారుల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శేష గిరిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలెంల విద్యాసాగర్, లక్ష్మణ్, నరేష్, గంగయ్య,నరేష్, సైదులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి

వలిగొండ : మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, శ్రీశైలం రెడ్డి, వెంకటేశం, ముత్యాలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

భువనగిరి : ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, గొబ్బిళ్లు, సంప్రదాయ దుస్తులతో పట్టణంలోని పలు పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. భోగిమంటలు వేసి దాని చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేశారు. పతంగులు ఎగురవేశారు. హరిదాసుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, ట్రెజరర్ తోట శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ థామస్ చాకో, ఏఓ రవికుమార్, పీఈటీలు కె శ్రీకాంత్, చంద్రం, లావణ్య పాల్గొన్నారు.


భువనగిరి : జీనియస్ హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


భూదాన్‌పోచంపల్లి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వేసిన బోగి మంట

ఆత్మకూరు(ఎం) మండలంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్, సరస్వతి విద్యాలయం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. రంగు, రంగుల ముగ్గులను వేశారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, ప్రిన్సిపాల్స్ పావని కోటేశ్వరి, పంజాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, శాంతినికేతన్ స్కూల్‌తో పాటు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో భోగి మంటలు వేశారు. శాంతికేతన్ స్కూల్ విద్యార్థులు హరిదాసుల వేషధారణలో ఆకట్టుకున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ స్కూల్ హెచ్ఎం రాజారెడ్డి, కృష్ణవేణి స్కూల్‌డైరెక్టర్ వంగూరి పాండు, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, వంగూరి స్వాతి, ఎడ్ల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

గుండాల : సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


మోత్కూరు : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


గుండాల : కస్తూరిబా గాంధీ పాఠశాలలో..


చౌటుప్పల్ : తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

గాయత్రి పాఠశాలలో..

వలిగొండ : మండలకేంద్రంలోని గాయత్రి పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సందర్భంగా పాఠశాల చైర్మన్ నరహరి, అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం భిక్షపతి, వెంకటేశం, బీమిడి కవిత, గుండ్ల రమ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని కృష్ణవేణి, ట్రినిటీ హైస్కూల్, మండలంలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోగిమంటలు వేశారు. గంగిరెద్దులు, హరిదాసుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమాల్లో కృష్ణవేణి డైరెక్టర్లు గుత్తా గోపాల్‌రెడ్డి, గుత్తా కవిత, ట్రినిటీ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రిన్సిపల్ చందన, వైస్ ప్రిన్సిపల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో, మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో నెమిల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మోంటిస్సోరీ పాఠశాల కరస్పాండెంట్ దశరథగౌడ్, ప్రిన్సిపాల్ లలితాదేవి పాల్గొన్నారు.


వలిగొండ : గాయత్రి పాఠశాలలో..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ బి.కవిత, ఉపాధ్యాయులు సైదులు, హైమద్‌పాషా, రవీందర్‌రెడ్డి, నవీన్, నర్సింహ, సంపూర్ణ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, గీత, నవనీత, సృజన, వీణా, రాధిక, అరుణ ఉన్నారు.

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి నగదు బహుమతులను అందజేశారు.అనంతరం న్యాక్‌సంస్థలో శిక్షణ పొందుతున్న మహిళలకు కుర్చీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కడమంచి సంధ్య, మాజీసర్పంచ్ కడారి సత్తయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేశం, దండిగ అంజయ్య, నాగులంచె నరేష్, మేడి మల్లేష్, అర్రూరి మహేష్, మేకల మహేష్, కిరణ్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : మాంటిస్సోరి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు


మోటకొండూర్: మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో..


ఆత్మకూరు(ఎం) : ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీటీసీ యాస కవిత


రామన్నపేట : బహుమతులు అందజేస్తున్న నాయకులు

అమ్మఒడి అనాథాశ్రమ నిర్వాహకుడు శంకర్ మృతి


శంకర్ (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అమ్మఒడి అనాథాశ్రమ నిర్వాహకుడు జెల్లా శంకర్ బుధవారం మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్న ఆయన హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చేరగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన అంత్యక్రియలు స్వస్థలమైన చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఆయన మృతదేహానికి కొడారి వెంకటేశ్ నివాళులర్పించారు.

జెల్ల శంకర్‌కు ఘన నివాళి

చౌటుప్పల్ : ఆలేరు మండలంలోని వంగపల్లి వద్ద అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్న మండలానికి చెందిన జెల్ల శంకర్ బుధవారం రాత్రి మృతిచెందాడు. గురువారం ఆయన అంత్యక్రియలను పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఆయన మృత దేహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్‌రావు, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, దాసరి మల్లేషం, కర్నాటి ధనుంజయ్యలు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, గంజి భావనాబుషి, పోలోజు శ్రీధర్‌బాబు, గోశిక విఠలేశ్వర్, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, రఘునాథ్, గోశిక భావనాబుషి, ధనుంజయ్య ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

భువనగిరి క్రైం: అక్రమంగా టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి రూరల్ ఎస్ఐ పి. శివనాగప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన కొడిత్యాల వెంకటేశ్వర్లు భువనగిరి మండలంలోని గౌసనగర్ సమీపంలో పీడీఎస్ బియ్యాన్ని టాటా ఏస్ వాహనంలో తరలిస్తుండగా గురువారం వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. వాహనంలోని సుమారు 13.45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రాలు అందజేశారు. 10వ వార్డు పరిధిలో ఉన్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 50లక్షల నిధులను కేటాయించాలని కోరుతూ కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ ఆధ్వర్యంలో, కోతుల బెడదను నివారించాలని కోరుతూ విద్యానగర్ కాలనీవాసులు వినతిపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీధర్ బాబు, బాబాషరీఫ్, సైదులు, శిరీషపరమేష్, మల్లేష్, లింగస్వామి, రాజ్యలక్ష్మి , సుభాష్‌చంద్రాచారి, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌చారి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

వలిగొండ : పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పసల విజయానంద్, చంద్ర శేఖర్, విజయ్ కుమార్, మీది యాదయ్య, అహమద హనీఫ్, ఉపేందర్, బతిని నాగేష్, గరిసే రవి, ఎండి సయ్యద్, శ్యామల సాయి, బతిని దేవేందర్, శివ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను గురువారం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, పైళ్ల కర్ణాకర్ రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు పట్టాభి సీతారామ్ రెడ్డి, గంగుల కృష్ణా రెడ్డి, మధు సూదన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ప్రదీప్ కన్నా, కృష్ణారెడ్డి, తడక రాజు, హాజీ, రవీందర్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో, రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోగ వెంకటేశం, ఉపాధ్యక్షుడు బల్ల నరహరి, చెన్న నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి బల్ల మురళి, మాజీ అధ్యక్షుడు రాచకొండ స్వామి, పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు పాల్గొన్నారు.


వలిగొండ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

ఆడ పిల్లలపై వివక్షను నిర్మూలించాలి

ఆత్మకూరు(ఎం): ఆడ పిల్లలపై వివక్షను నిర్మూలించేందుకు కృషి చేయాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో బేటీ బచావో..బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా ఆడ పిల్లలను చదివించాలన్నారు. అనంతరం ఆడ పిల్లల తల్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ హర్ష, లిఖిత పాల్గొన్నారు.

ఆడ పిల్లలను ప్రోత్సహించాలి

రామన్నపేట : ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత కోరారు. బేటీ బచావో-బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్‌వాడీ కేంద్రాల్లో అడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానించారు. తల్లులకు చీరలను, చిన్నారులకు ఫ్రాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు భార్గవి, హేమలత, లలిత తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో బాలింతకు చీర అందిస్తున్న సీడీపీఓ చంద్రకళ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బేటి బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సీడీపీఓ చంద్రకళ, సూపరిండెంట్, శశికళ, మనీషా, పుష్పా, సూపర్‌వైజర్ లక్ష్మీ, యశోద, టీచర్లు శోభ, ఉమా, కల్పన, రమాదేవి పాల్గొన్నారు.


మోత్కూరు : ఆడ పిల్లల తల్లులను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఆడ పిల్లల తల్లులకు చీరల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడ పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు చీరలు, పిల్లలకు ఫ్రాకులు పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు సీడీపీఓ జోత్స్న, డీహెచ్‌ఈడబ్ల్యూ హర్ష, నిఖిత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ పాల్గొన్నారు.

శివన్నగూడ రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేయాలి

మర్రిగూడ: శివన్నగూడ రిజర్వాయర్‌లో నష్టపోయిన భూ నిర్వాసితులకు మల్లన్నసాగర్ తరహాలో పరిహారం చెల్లించి, రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యామ్‌సుందర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు భూ నిర్వాసితులకు, ముంపు గ్రామస్తులకు ఇచ్చిన ప్రతి హామీతోపాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించడంతోపాటు తక్షణమే పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ, కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మీడియా కన్వీనర్ పిట్టల శ్రీనివాస్, చిట్యాల యాదగిరిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, నర్ర పరమేష్, రాజేందర్‌నాయక్, పిట్టల అశోక్, చింతల రామకృష్ణ, శివాజీ, భిక్షమాచారి, రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


శివన్నగూడ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న శ్యాంసుందర్‌రావు

పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

యాదగిరిగుట్ట: పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు పార్టీ కృషి చేసుందన్నారు. అనంతరం పలువురు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, కార్యవర్గ సభ్యులు బంగారు, గ్రామశాఖ కార్యదర్శి ముఖ్యర్ల పెంటయ్య, పల్లెపాటి ఆంజనేయులు, నగేష్, భగత్‌సింగ్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.


పార్టీ సభ్యత్వం అందజేస్తున్న కళ్లెం కృష్ణ

చికిత్స పొందుతున్న బాలుడి మృతి

ఆత్మకూరు(ఎం): ఇటుక బట్టీల వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిందపడిన బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. ఈ ఘటన ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలో చోటుచేసుకుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం మహసనబ్ జిల్లా సురేయిపల్లి గ్రామానికి చెందిన జగత్ సరస్వతి- వినయ్ దంపతులు ఉపాధి నిమిత్తం కొరటికల్‌లోని ఇటుక బట్టీల వద్ద పనిచేసేందుకు రెండు నెలల క్రితం వచ్చారు. ఈనెల 6న తల్లిదండ్రులు ఇటుక బట్టి పనుల్లో ఉండగా వారి కుమారుడు వికాంత్(14) ఆడుకుంటూ కింద పడిపోయాడు. వారు గమనించి భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి జగత్ సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు దుర్మరణం

సంస్థాన్ నారాయణపురం: తాటిచెట్టు ఎక్కుతుండగా గుండెపోటు రావడంతో చెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వావిళ్లపల్లి గ్రామానికి చెందిన కుక్కల లింగస్వామి(47) రోజు మాదిరిగానే గురువారం రాత్రి కల్లు తీయ్యడానికి గ్రామ శివారులో తాటిచెట్టు ఎక్కాడు. చెట్టు మధ్య వరకు ఎక్కిన తర్వాత అతడికి గుండెపోటు రావడంతో చెట్టు పైనుంచి జారి పడ్డాడు. లింగస్వామిని కుటుంబ సభ్యులు చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక కేజేఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని గురువారం జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్, ఉపాధ్యక్షుడు సంగి స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బైరపాక సరేష్, అధికార ప్రతినిధిగా కంతి బాలరాజు, ప్రధాన కార్యదర్శులుగా కందుల స్వామి, బోగారం మురళి, రాములు, స్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, బొట్ల శ్రీను, కృష్ణ, పాల్గొన్నారు.

వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా బల్ల యాదేష్

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని వివేకానంద యువజన సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బల్ల యాదేష్, గౌరవ అధ్యక్షుడిగా బింగి పాండురంగం, ఉపాధ్యక్షుడిగా బింగి రాజు, కార్యదర్శిగా బింగి శివకుమార్, కోశాధికారి బల్ల హరీష్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన బల్ల యాదేష్‌ను సన్మానించారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

భువనగిరి టౌన్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను గురువారం భువనగిరిలోని ఓ హోటల్‌లో ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో యూత్ కాంగ్రెస్ కృషి ఎనలేనిదన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్యాడ్లు,పెన్నులు, స్టడీ మెటీరియల్ అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు మందుల కిరణ్, ఇటికాల సుధాకర్, సురారం భాస్కర్, సురేష్, బాలకృష్ణ పాల్గొన్నారు .

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం మహాత్మాగాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాలకు ఫ్యాన్లు బహూకరించారు. కార్యక్రమంలో ఆ సంస్థ స్పెషల్ ఆర్టీఓ గంట రవీందర్, ఎస్ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సవాల పోస్టర్‌ను గురువారం ఎస్ఐ రాఘవేంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీటీసీ శివరాత్రి కవితవిద్యాసాగర్, దోనూరి జైపాల్‌రెడ్డి, జక్కిడి ధన్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రాజాపేట: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె భీమయ్య, మత్స్యగిరి, బొల్లెపల్లి సీతయ్య, డైరెక్టర్లు నల్ల నాగయ్య, మన్నె రాములు, రాజు, వెంకటేష్, నర్సయ్య, బాలయ్య, కోమటి లింగయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరి : లక్ష్మీనర్సింహా స్వామి ప్రమాద బీమాపై శుక్రవారం భువనగిరిలో నిరనిర్వహించనున్న అవగాహన సదస్సును జయప్రదం చేయాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

ఆలేరురూరల్ : చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఆలేరు పద్మశాలీ సంఘం నాయకులు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ త్రిఫ్ట్, చేనేత మిత్ర, ప్రభుత్వం పథకాలను కొనసాగిస్తూ చేనేత వృత్తి ద్వారా జీవనం కొనసాగిస్తున్న ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. రూ.5లక్షల చేనేత కార్మిక బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందిగట్ల నరేందర్, రచ్చ హనుమంతు, దత్తు, శివశంకర్, శ్రవణ్, మధు, కిశోర్ పాల్గొన్నారు.